

దరహాసం : అభిమానులను చూస్తూ పవన్ ఆనందం



మా పవర్ స్టార్ : పవన్‌కు వేగుళ్ల పుష్పగుచ్ఛం

వైసీపీకి పొలిటికల్



ఆలోచించి ఓటేయండి : మండపేట సభలో అభిమానులకు పవన్ పిలుపు

హాలిడే ప్రకటించండి!

మండపేట, మే 1 : కోనసీమలో క్రాప్‌హాలిడే ప్రకటించినట్టుగా వైసీపీకి ఈ ఎన్నికల్లో పొలిటికల్ హాలిడే ప్రకటించాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట కేపీరోడ్డులో బుధవారం అమలాపురం ఎంపీ టీడీపీ అభ్యర్థి హరీష్ మాధుర్, మండపేట అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల సభలో మండుటెండలో పవన్ గంటపాటు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంపైన, వైసీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులు అక్రమాలపైనా విరుచుకుపడ్డారు. ఇక్కడ 50 రైస్‌మిల్లులు ఉన్నాయి. కానీ రైతులు నష్టాల్లో ఉన్నారు. వైసీపీ నాయకులు అమ్మకాలు సాగించే గంజాయికి మాత్రం గిట్టుబాటు ధర ఉంది. వేలకోట్ల అమ్మకాలూ సాగుతాయి. సినిమా టిక్కెట్లకు అధికారులు వస్తారు.. కానీ గంజాయి నిర్మూలనకు రారని ధ్వజమెత్తారు. ఐదేళ్లలో ఒక్కసారి కూడా రైతులకు మద్దతు ధర ఇవ్వలేదు. మూడు వేల మంది రైతులు చనిపోయారు. వ్యవసాయంలో రాయితీలు తీసేశారు. ఈ రోజున ఎందుకు ఇవ్వడం లేదని అడిగితే దాడులు తప్ప సమాధానం లేదు. 2020లో హుద్‌హుద్ తుఫాన్ కారణంగా రూ.250 కోట్ల మేర పంటనష్టం వాటిల్లినా పరిహారం ఇవ్వలేదు. తెలంగాణలో వరిసాగు పెరుగుతుంటే అన్నపూర్ణ ఆంధ్రలో మాత్రం వరి సాగు తగ్గింది. మద్దతు ధర ఇవ్వరు.. చివరకు రైతులిక్కడ క్రాప్‌హాలిడే ప్రకటించాల్సి వచ్చింది. దీనికి సమాధానంగా వైసీపీకి రాష్ట్రవ్యాప్తంగా పొలిటికల్ హాలిడే ఇవ్వాలని పవన్ పిలుపునిచ్చారు. జగన్‌కు నెలకు పది కోట్లు వంతున కపిలేశ్వరపురం, తాతపూడి, కోరుమిల్లి కేదార్లంక ఇసుక ర్యాంపుల నుంచి వెళ్లిందని ఆరోపించారు. అదే డబ్బుతో ఇప్పుడు ఓట్లు కొంటున్నాడన్నారు. జగన్.. ఇప్పుడు క్లాస్ వార్ అంటూ అందరినీ కలిపి దోచేయడం కాదు...సీఎం దోస్తున్నాడా. పవన్ దోస్తున్నాడా ప్రతి ఒక్కరూ ఆలోచించండి. ప్రకృతిలో పంచభూతాలు అందరివి. మేడే రోజున చెబుతున్నా.. సహజ వనరులపై అజమాయిషీ చేస్తే అథః పాతాళంలోకి తొక్కేస్తా..తోట త్రిమూర్తులుకూ చెబుతున్నా అంటూ పవన్ ధ్వజమెత్తారు. కూటమి అన్నదమ్ములను కలుపుతుంటే వైసీపీ మాత్రం జగన్ కుటుంబాన్ని విడదీస్తోందని పవన్ అన్నారు. కొత్తపేటలో బండారు బ్రదర్స్ ఇద్దరు వేర్వేరుగా ఉంటే.. వారిని కూటమి ఒక్కటి చేసిందన్నారు. జగన్ మాత్రం తన కుటుంబంలో చెల్లిని, తల్లిని విడదీస్తే తమ కూటమి అన్నదమ్ములను కలిపిందన్నారు. తనకు ఎవరిమీద ద్వేషం ఉండదన్నారు. కాపు కులం వాడుకున్న ఇక్కడి వైసీపీ అభ్యర్థి తోట కాపులకు చేసిందేమీ లేదన్నారు. ద్రాక్షారామలో దేవదాయ శాఖకు చెందిన భూమిని కాపు కమ్యూనిటీ హాల్ కోసం సేకరిస్తే ఆ భూమి తోట చేతుల్లోకి వెళ్లిందన్నారు. కాపు యువతనుద్దేశించి మాట్లాడుతూ మీరు పాతతరంలాగా మోసపోకండని హితవు పలికారు.



విక్టరీ ఓటేయండి : వేదికపై పవన్‌తో అమలాపురం ఎంపీ అభ్యర్థి హరీష్, ఎమ్మెల్యే అభ్యర్థులు వేగుళ్ల, నల్లమిల్లి, బండారు, సుభాష్

రామచంద్రపురంలో 30 ఏళ్లపాటు శత్రువులుగా ఉన్న ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, తోట త్రిమూర్తులు కలవడం వారి అవకాశవాదానికి అద్దంపడుతోందన్నారు. ఈ ఇద్దరు నేతలు జొన్నాడ, యానాం మధ్య ఏటిగట్టును ఆధునీకరించడంలో ఎందుకు చొరవ చూపలేకపోయారని ప్రశ్నించారు. వారిద్దరూ రాజకీయ అవసరాలకు కలిశారు. తోట జనసేనలోకి రావడం లేదు. నాకు సంకేతాలు పంపలేదని పవన్‌కల్యాణ్ స్పష్టంచేశారు. మండపేటలో ఓ ప్రైవేటు పాఠశాలలో జరిగిన వివాదాన్ని ప్రస్తావిస్తూ కూటమి ఉంటే అలా జరుగుతుందా, కూటమి ప్రభుత్వం ఉంటే తాను తాట తీస్తానని పేర్కొన్నారు. వైసీపీ కాకినాడ సిటీ అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఇంటిలో మూడు పదవులు ఉన్నాయని, ఇప్పుడు వారే రైతులను దోచేస్తున్నారని ఆరోపించారు. కూటమి అభ్యర్థులకు ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. వైసీపీని తరిమి తరిమికొట్టాలన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి కూటమి నేతలు, జనసేన ఇన్‌చార్జిలు వేగుళ్ల లీలాకృష్ణ, పోలిశెట్టి చంద్రశేఖర్, బండారు శ్రీనివాసరావు, మునిసిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్. నల్లమిల్లి వీర్రెడ్డి, బీజేపీ నేత కోటిపల్లి సాయిరాం, టీడీపీ నేత వి.సాయికుమార్‌బాబు, అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.



- మండపేటలో పవన్‌కల్యాణ్ పిలుపు
- రైతులకు మద్దతు ధర లేదు..
- గంజాయికి మాత్రం ఉంది
- సహజ వనరులపై అజమాయిషీ చేస్తే తొక్కేస్తా
- వైసీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులుపైనా ధ్వజం
- తోట, పిల్లి కలయిక రాజకీయ అవకాశవాదం
- కూటమి అభ్యర్థులను గెలిపించండి

పవన్‌కు ఘనస్వాగతం

మండపేటలో జరిగిన బహిరంగ సభకు హెలికాప్టర్‌లో వచ్చిన జనసేనాని పవన్‌కల్యాణ్‌కు జనసేన, టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. మండపేట బైపాస్‌రోడ్డులో ఉన్న హెలిపాడ్ వద్ద పవన్‌కు మండపేట కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, కొత్తపేట, రామచంద్రపురం, అనపర్తి కూటమి అభ్యర్థులు బండారు సత్యానందరావు, వాసంశెట్టి సుభాష్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం పవన్ బైపాస్ రోడ్డు నుంచి భారీ బైక్ ర్యాలీతో కలవపువ్వు సెంటరుకు చేరుకుని అక్కడ జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. సభ ముగిసిన తర్వాత నేతలు ఆయన విశాఖకు బయలుదేరి వెళ్లారు.

పెంచుకుంటూపోతాం..



ఇదా అర్థం..!?

ఆ చేత్తో ఇచ్చి.. ఈ చేత్తో దోపిడీ

ఇదే వైసీపీ సర్కారు సంక్షేమం మతలబు

ఐదేళ్లూ బాదుడే.. బాదుడు

- సామాన్య, మధ్యతరగతి వర్గాలన్నీ చిత్తు
- అందుబాటులో లేని నిత్యావసరాల ధరలు
- విద్యుత్ బిల్లులు, ట్రూఅప్ చార్జీల పేరిట భారం
- ఇంటి పన్ను, రిజిస్ట్రేషన్ చార్జీల్లోనూ అదే బాదుడు
- చివరకు చెత్త పన్ను పేరిటా నరకం

జగన్ పాలన ఐదేళ్లూ.. పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాలకు దినదిన గండమే. తెల్లారితే రోజునెలా నెట్టుకురావాలో అనే దిగులు.. ఆర్థికంగా నిత్యం నలిగిపోవడమే. నెల జీతంతోనో, కనీస వేతనంతోనో, రోజు కూలీతోనో బతుకుబండిలాగే గడిచిన అయిదేళ్లూ పడరాని పాట్లు పడ్డారు. రోజురోజుకు పెరిగిపోతున్న ధరలు ఓవైపు, ప్రభుత్వమే ఆ పన్ను ఈ పన్ను అంటూ పెంచడంతోపాటు విద్యుత్ చార్జీలు మొదలుకొని అన్ని రకాల చార్జీలను అమాంతం పెంచేయడం ఆయా వర్గాలను ఊపిరిసలపనివ్వలేదు. నిత్యావసర సరుకులు కొనాలంటే భయం.. కరెంటు బిల్లు వస్తే గుండెదడ.. ఇంటిపన్నులు, ఆస్తి పన్నులు, రిజిస్ట్రేషన్ల చార్జీలు.. చివరకు చెత్త పన్ను అంటూ బడుగుజీవుల కష్టాన్ని పీల్చేసిన వైనాలు ఎన్నో. పెంచుకుంటూ పోతాం.. అని జగన్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ. అది సంక్షేమ పథకాలకే పరిమితం కాలేదు.. ఇలా ఎడాపెడా చార్జీలు, ధరల పేరిట ఆ జనం నుంచి మళ్లీ లాగేసిన సిత్రాలు చాలా ఉన్నాయి. అందులో కొన్ని...

ఇంధన ధరపై తగ్గేదేలే..

పిఠాపురం : ఒక్క మన రాష్ట్రంలోనే పెట్రో ధరలు భగ్గుమంటున్నాయి. 2019 మేలో లీటర్ పెట్రోల్ ధర రూ.79.07, డీజిల్ రూ.73 ఉండగా ప్రస్తుతం పెట్రోల్ రూ.109.31, రూ.97.17లకు పెరిగింది. దేశంలోనే ఈ ధరలు అధికం. రాష్ట్రంలో వివిధ రకాల పన్నులతో పాటు సర్ చార్జీలను విధించడంతో ధరలు అధికంగా ఉన్నాయి. పలు రాష్ట్రాలు పన్నులు తగ్గించినా రాష్ట్రంలో మాత్రం తగ్గించేందుకు వైసీపీ సర్కారు అంగీకరించలేదు. కాకినాడ జిల్లాకు చెంతనే ఉన్న యానాంలో పెట్రోల్ లీటరు ధర రూ.94.84 ఉండగా, డీజిల్ ధర 84.68గా ఉంది. అంటే మన రాష్ట్రంతో పోల్చుకుంటే అక్కడ లీటరు పెట్రోల్ రూ.14.47, డీజిల్ రూ.12.49 తక్కువగా ఉంది.

'నిత్యావసరాలు'.. ఆకాశంలో..

పిఠాపురం, మే 1 : పప్పులు, ఉప్పులు, నూనెలు, మసాలా సరుకులు, పాలు ఇలా ప్రతి నిత్యావసర వస్తువు ధర ఆకాశమే హద్దుగా పెరిగిపోయాయి. అడ్డూఅదుపూ లేకుండా ధరలు పెరుగుతున్నా ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోవడంలో విఫలమైంది. బతుకు భారమై ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టలేదు. మేము అధికారంలోకి రాగానే అధిక ధరలపై ఉక్కుపాదం మోపుతాం. ధరలన్నింటినీ నియంత్రిస్తాం. ఇది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ చెప్పిన మాటలు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఏటా పెరుగుతూనే ఉన్నాయి. కొన్ని రకాల నిత్యావసరాలు 50 నుంచి 100 శాతం, మరి కొన్ని 100 నుంచి 300 శాతం వరకూ పెరిగాయి. ఉల్లిపాయల ధరలు కిలో రూ.230 వరకూ పెరిగినా చలనం కనిపించలేదు. టమాటాలు కిలో రూ.140కి పెరిగినా ప్రభుత్వం జోక్యం చేసుకోలేదు.ఐదేళ్ల కిందట కందిపప్పు ధర కిలో రూ.70-90 ఉండగా ఇప్పుడు రూ.200కి పెరిగింది. మినపప్పు ధర రూ.60 ఉండగా ప్రస్తుతం రూ.125, పెసరపప్పు రూ.70 నుంచి రూ.120, సన్‌ఫ్లవర్ ఆయిల్ కిలో గతంలో రూ.75 ఉండగా రూ.200 దాటి విక్రయించారు. ప్రస్తుతం రూ.120లు ఉంది. పెరగగా, పామాయిల్ రూ.55 నుంచి రూ.100కు పెరిగింది. బియ్యం సన్నరకం కిలో రూ.28 ఉండగా ఇప్పుడు రూ.56కి పెరిగింది. జీలకర్ర కిలో రూ.150 ఉండగా ఇప్పుడు ఏకంగా రూ.600-700 వరకూ పెరగగా, వెల్లుల్లి రూ.100 నుంచి 350కి పెరిగాయి. పాలు, ఇతర నిత్యావసరాలు, కూరగాయలు సహా నిత్య జీవనంలో ఉపయోగపడే అన్ని వస్తువుల ధరలు భారీగా పెరుగుదల బాటలోనే ఉన్నాయి. అయినా ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వాటి నియంత్రణపై దృష్టి పెట్టలేదు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు.

జనం ఆస్తి.. జగన్ పెత్తనం!

జగన్ సర్కారు వచ్చిన తర్వాత రిజిస్ట్రేషను చార్జీలను అమాంతంగా పెంచేసింది. ఈ ఐదేళ్లలో భూములు/స్థలాల ధరలు ఏకంగా 200 శాతానికి పైగా పెరిగిపోయాయి. మరోవైపు కార్డ్‌ప్రైమ్ పేరుతో జిరాక్స్ పత్రాలను హక్కుదారుడి చేతిలో పెట్టే పనికి తెరతీశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక క్రమం తప్పకుండా 'బాదుడు' మాత్రం బాదేశారు. 2020, 2022, 2023 మే నెలలో అర్బన్, రూరల్ ఏరియాల్లో అప్పటి వరకూ ఉన్న అధిక ధరలకు మరో 50 శాతం జోడించారు. అపార్ట్‌మెంట్లలో చదరపు అడుగుకు సుమారు 30 శాతం మేర అధికం చేశారు. జిల్లాల పునర్వవస్థీకరణ 2022 ఏప్రిల్‌లో జిల్లా కేంద్రాలతో పాటు డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ధరలను పెం చింది. ఆ తర్వాత 2023 జూన్ 1 నుంచి మళ్లీ భూములు, రిజిస్ట్రేషన్ల ధరలు పెంచుతూ ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయి. దీంతో ఐదేళ్ల కిందట రూ.10 వేలు ఉండే చదరపు గజం ప్రభుత్వ ధర ఇప్పుడు రూ.30 వేలకు చేరింది. మరోవైపు భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఆస్తి పత్రాలు ఒరిజినల్స్ ప్రభుత్వం వద్ద ఉంచుకొని జిరాక్స్ కాగితాలు హక్కుదారుడి చేతిలో పెట్టే బృహత్తర 'పథకాన్ని' జగన్ ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చింది. కార్డ్‌ప్రైమ్ 2.0 పేరుతో కకావికలానికి తెరతీసింది. ఎన్నో ఏళ్లగా వస్తున్న పుస్తకంలో వేలిముద్రల విధానాన్ని తీసేసింది.డిజిటల్ రూపంలో సంతకంలో తేడా వస్తే భౌతికంగా నిరూపణకు అవకాశమే లేదు.ఎక్కడో విదేశాల్లో ఉంటూ ఇక్కడ మన బ్యాంకు అకౌంట్‌లో డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుపోతున్నారు.మరి భూములు/స్థలాల రిజిస్ట్రేషన్లలో డిజిటల్ సంతకాలనే నమ్ముకోవడంలో 'అంతర్యం'ఏమిటో జగన్ సర్కారుకెరుక. - రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి

చివరకు చెత్త పన్ను పేరిటా బాదుడే

రాజమహేంద్రవరం సిటీ : రాజమహేంద్రవరం నగరం ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు వాణిజ్య కేంద్రం. ఈ నగరం వైశాల్యం 44 చదరపు కిలోమీటర్లు.50 డివిజన్లు, 95 వేల నివాస గృహాలు, 20 వేల కమర్షియల్ భవనాలతో నగరం విస్తరించి ఉంది.ఏటా పన్నుల రూపేణా రాజమహేంద్రవరానికి రూ.45 కోట్లు డిమాండ్ ఉంది. ఈ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న కమర్షియల్, రెసిడెన్షియల్ భవనాలు,వ్యాపార సముదాయాల పన్నులను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచివేసింది. పన్నులు చెల్లిస్తున్న వారి భవనాలను బట్టి ప్రతి ఏటా 0 నుంచి 15 శాతం అదనంగా పన్నులను పెంచారు. పన్నుల విధా నంలో 5,7,10,15 శాతం వరకూ పెంచుకుంటూపోయారు.దీంతో నివాస,వాణిజ్య పన్నుల భారం కూడా ప్రజలపై పడింది.రాష్ట్ర వ్యాప్తంగా పన్నులు పెంపు చేశారు. చివరకు చెత్త పన్ను పేరిట ఒక కొత్త పన్ను విధానాన్నీ వైసీపీ సర్కారు అమల్లోకి తెచ్చింది

విద్యుత్ చార్జీలు మోత మోగించారు..

పిఠాపురం : వైసీపీ పాలనలో విద్యుత్‌చార్జీల మోత మోగించారు. బిల్లుల భారం మూడు రెట్లు పెరిగింది. సర్దుబాట్లు పేరుతో విధించిన సర్‌చార్జీలు ప్రజలకు షాక్‌ను ఇచ్చాయి. ఐదేళ్ల క్రితం నెలకు రూ.200-300 మధ్య వచ్చే విద్యుత్ బిల్లులు ప్రస్తుతం రూ.500నుంచి రూ.750 వరకూ వస్తున్నాయి. విద్యుత్ చార్జీలను ఐదేళ్లపాటు పెంచబోనంటూ ఎన్నికల ముందు ప్రకటించిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు షాక్ ఇచ్చారు. శ్లాబుల మార్పుతో మొదలు పెట్టి సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై మోయలేని భారం మోపారు. విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని ప్రజలపైకి నెట్టి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనివల్ల ఒకే సమయంలో నాలుగు సర్దుబాటు చార్జీలను ప్రజలు చెల్లిం చారు. ఏకంగా విద్యుత్ చార్జీల శ్లాబుల సర్దుబాటు, వినియోగ చార్జీలు, సర్దుబాటు చార్జీలు కలుపుకుని బిల్లులు 300శాతంపైగా పెరగడం, పలుమార్లు తనిఖీల్లో లోడు అధికంగా ఉందంటూ చార్జీలు చెల్లించాలని బిల్లులతో కలిపి ఇవ్వడంతో చెల్లింపులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మూడు సార్లు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచేశారు..



సామాన్యుడు భూమి కొనుగోలు చేయలేని విధంగా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచేశారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మూడు దఫాలు భూమి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచింది. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో భూమి విలువ పది నుంచి 20 శాతానికి పెరిగింది.
- బీవీ.సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాది, ముమ్మిడివరం

చెత్తపై పన్ను వేసిన ఘనత జగన్‌దే..



ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ చార్జీలు రెట్టింపు చేశారు. ఏకంగా 9 సార్లు చార్జీలు పెంచిన ఘనత జగన్‌దే. ఇంటి పన్ను, చెత్త పన్ను పెంచారు. ఇవి సామాన్యులకు పెనుభారంగా మారాయి. చెత్తపై పన్ను వేసిన ఘనత వైసీపీకే దక్కుతుంది.
- సుంకర శ్రీనివాస్, సీహెచ్ గున్నేపల్లి

ఇష్టానుసారంగా నిత్యావసరాల ధరలు పెంపు



నిత్యావసర ధరలపై నియంత్రణ లేక ఇష్టానుసారం పెరిగిపోతున్నాయి.గత టీడీపీ ప్రభుత్వంలో రూ.100లు ఉండే కందిపప్పు ప్రస్తుతం రూ.200 ఉంది. అన్ని ధరలు రెట్టింపు పెరిగిపోయాయి. సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.
- కె.మంగాదేవి, గృహిణి, ముమ్మిడివరం

ఇంధన ధరల భారం మోపారు..



సామాన్యులపై ఇందన ధరల భారం మోపారు. అన్ని రాష్ట్రాలు తగ్గించినా మన రాష్ట్రంలో మాత్రం తగ్గించలేదు.ఇంధనంపై రకరకాల పన్నులు విధించడంతో సామాన్యుడు తట్టుకో లేకపోతున్నారు. వినియోగదారులపై భారం పెరిగింది.
- గోదశి గణేష్, పళ్లవారిపాలెం, టీవీ మెకానిక్

వైసీపీ ప్రభుత్వంలో బాదుడే..బాదుడు



ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజలపై బాదుడే బాదుడు. నా ఊహ తెలిసిన తర్వాత ఇప్పటి వరకు చెత్తపై పన్ను కట్టడం తెలిదు. వైసీపీ ప్రభుత్వంలో మాత్రం చెత్తపై పన్ను వేశారు. దీనికి తోడు కరెంట్ బిల్లులు నిత్యావసర ధరలు పెంచేశారు. మళ్లీ ఇదే ప్రభుత్వం ఉంటే ఇక సామాన్యులు బ్రతకలేరు.
- చోడే రామచంద్రమూర్తి, మారేడుబాక, మండపేట మండలం

ఐదేళ్లలో అన్ని ధరలు భారీగా పెంచేశారు..



నిత్యావసరాల ధరలు పెరిగిపోయాయి. పప్పులు, ఉప్పులు ఐదేళ్లలో భారీగా పెరిగాయి. వంట గ్యాస్, కరెంట్ బిల్లులు, చెత్తపై పన్ను ఇబ్బుముబ్బడిగా పెంచేశారు. వైసీపీ ప్రభుత్వంలో సామాన్యుడు బతకలేని పరిస్థితి.
- చల్లా నాగమణి, మండపేట

గృహ సామగ్రి ధరలు పెరిగాయి..



చిన్న ఇల్లు కట్టుకుందామంటే పెరిగిన గృహ సామగ్రి ధరలు చూసి వెనకడుగు వేయాల్సి వస్తుంది. ప్రభుత్వం ధరలు అదుపు చేయకపోతే గ్రామీణ ప్రాంత ప్రజలకు సొంతిళ్లు కూడా ఉండవు.
- సోముల ఉపేంద్ర, బి.కొత్తూరు, తునిరూరల్

ఇంటి పన్నులు అమాంతం పెంచేశారు..



గత ఐదేళ్లలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఒరిగిందేమీ లేదు. ఇంటిపన్ను పెంచేశారు. గతంలో ఇంటిపన్ను రూ.800లు చెల్లిస్తుంటే ఇప్పుడు ఏకంగా రూ.1150కు చేరింది.విద్యుత్ బిల్లులదీ ఇదే పరిస్థితి. కట్టలేకపోతున్నాం. గతంలో రూ.800 వస్తే నేడు రూ.1200 చెల్లిస్తున్నాం. ఇంట్లో ఏసీ కూడా లేదు.
- సీహెచ్ మధుకిరణ్, బి.కొత్తూరు, తునిరూరల్

ఐదేళ్లలో అన్ని ధరలూ పెంచేశారు..



గత ఐదేళ్లలో కూరగాయలు, కందిపప్పు, నూనె, మిర్చి ఇతర ధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. గత ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల ధరలు అదుపులో ఉండేవి.నేడు ధరలు పెరిగి అవస్థలు పడుతున్నాం.
- బి.నరేష్, తుని

నేడు హోం ఓటింగ్!

తొలి విడతకు అంతా సిద్ధం.. 8న మలివిడత.. 13నా ఓటేయొచ్చు

85 ఏళ్లు దాటినవారు, పీడబ్ల్యూడీ ఓటర్లకు ఇంటి వద్దే ఓటు చాన్స్

రాజమహేంద్రవరం, మే 1 (ఆంధ్రజ్యోతి): పోలింగ్ బూత్‌లకు రాలేని స్థితిలో ఉన్న 85 ఏళ్ల దాటినవారు, పీడబ్ల్యూడీ ఓటర్లు హోంఓటింగ్ విధానంలో ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం ఉంది. తొలివిడతగా గురువారం, రెండో విడతగా ఈనెల 8న ప్రత్యేక బృందాలు ఆయా ఓటర్ల వద్దకు వెళ్లి ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తాయని తూర్పుగోదావరి జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. బుధవారం రాత్రి ఆమె ఒక ప్రకటన జారీచేశారు. ఎన్నికల కమిషన్ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఈ హోంఓటింగ్ ప్రకియ మొదలు పెట్టామన్నారు. జిల్లాలో హోం ఓటింగ్‌కు అంగీకరించిన వారు మొత్తం 1306 మంది ఉండగా, అందులో 85 ఏళ్లు దాటినవారు 648 మంది, పీడబ్ల్యూడీ ఓటర్లు 658 మంది ఉన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలో ఈ విధానం కోసం 400 మంది సిబ్బందితో 69 బృందాలు ఏర్పాటుచేశామన్నారు. ఈ రెండు విడతల్లో ఓటు వినియోగించుకోకపోతే మే 13న కూడా ఓటుహక్కును వినియోగించుకోవచ్చన్నారు. హోంఓటింగ్ ప్రక్రియ అంతా వీడియో రికార్డింగ్ చేస్తామని జిల్లా ఎన్నికల అధికారిణి మాధవీలత తెలిపారు. కాగా హోంఓటింగ్‌కు కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో కూడా ఏర్పాట్లు పూర్తిచేసినట్టు ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు తెలియజేశారు.

'గుర్తు'ంచుకోండి.. జనసేన గాజుగ్లాసు గుర్తు వివాదానికి తెర - 4లో

రాజాపై అభిమానం.. కూటమిపై నమ్మకం

నన్ను గెలిపిస్తాయి



ఇంటర్వ్యూ

- నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి
- మేనిఫెస్టోపై అనూహ్య స్పందన

ప్రజల్లో రాజాపై అభిమానం, కూటమిపై నమ్మకం తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని అంటున్న ప్రత్తిపాడు కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ..

ప్రత్తిపాడు కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజా - వివరాలు 5లో

అట్లుంటది జగన్‌తోని..!



వీక్లీ ఆఫ్‌లు మాయం

సామర్లకోట, మే1: పోలీసులకు వారాంతపు సెలవులు అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే వాటిని అలా అమలుచేసి ఇలా తీసేసారు. సరిగ్గా నాలుగేళ్ల కిందట జూన్ 19న జిల్లాలోని పోలీసులకు వారాంతపు సెలవులు అమలు చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తొలిరోజు సుమారు 62 మందికి మంజూరు చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖలోని సివిల్, ట్రాఫిక్, ఏఆర్, ఇలా పలు విభాగాల పరిధిలో ఉన్న అన్ని స్టేషన్లలోనూ వారాంతపు సెలవుల చార్టులను సిద్ధం చేశారు. ఈ చార్టులో ఆ స్టేషన్ పరిధిలోని సిబ్బంది ఏ రోజు వారాంతపు సెలవు తీసుకోవాలన్న సమాలోచనలు పొందుపరిచారు. సెలవు లేని ఉద్యోగం ఏదైనా ఉందా అంటే అది పోలీసు ఉద్యోగమేనా అనుకునే రోజుల్లో వారంలో ఒకరోజు సెలవు అమలు చేస్తారని తెలిశాక పోలీసు సిబ్బందితో పాటు వారి కుటుంబసభ్యులు ఎంతో ఆనందించారు. అయితే వారిలో ఈ ఆనందం ఎక్కువ కాలం నిలవలేదు. రోజులు గడిచే కొద్దీ సిబ్బంది కొరత ఉంది. సెలవులు లేవంటూ అధికారులు వారాంతపు సెలవులను పక్కన పెట్టేశారు. దీంతో ప్రభుత్వ తీరుపై పోలీసు సిబ్బంది ఆగ్రహంతో ఉన్నారు.

ఒకే ఒక్కడు

- టంగుటూరి ప్రభుత్వాన్ని పడగొట్టిన మన్యం ఎమ్మెల్యే
- మద్య నిషేధ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన కారం బాపన్నదొర



బాపన్నదొర

(రంపచోడవరం): 1953లో ఆంధ్ర రాష్ట్ర అవతరణతో తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు సారథ్యంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం ఒక్క ఓటు తేడాతో కూలిపోయింది అనే విషయం తెలుసా? ఆ ఒక్క ఓటు ఎవరిదో తెలుసా.. కారం బాపన్నదొర అనే గిరిజన ఎమ్మెల్యేది. ఇతను ఏజెన్సీ ప్రాంతంలోని ఎల్లవరం నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. తన హయాంలో ఎన్నో సంస్కరణలకు బీజాలు వేసిన టంగుటూరి సంపూర్ణ మద్య నిషేధానికి కూడా బీజం వేయాలని ప్రయత్నించారు. ఈ బిల్లు కోసం ఓటింగ్ చేపట్టారు. ఇక్కడి గిరిజన ఎమ్మెల్యే కారం బాపన్నదొర మాత్రం మద్య నిషేధ బిల్లును వ్యతిరేకించారు. గిరిజనులకు మద్యం సేవనం సంప్రదాయమని చెబుతూ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ ఒక్క ఓటుతో సదరు బిల్లు వీగిపోయింది. దీంతో సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు చేయాలన్న ప్రకాశం పంతులు తపనకు ఆ నాటి సంకీర్ణ ప్రభుత్వంలో మద్దతు లభించలేదు. దీంతో నిబద్ధత కలిగిన నేతగా ఆంధ్ర రాష్ట్రంలోని తొలి ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలకే ప్రకాశం పంతులు తన ప్రభుత్వాన్ని రద్దు చేసుకున్నారు. దీంతో 1955లో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. అయితే సదరు ప్రకాశం పంతులు ప్రభుత్వం పడిపోవడానికి కారణమైన కారం బాపన్నదొర కూడా గిరిజన ప్రతినిధిగా గిరిజన ప్రయోజనాల కోసమే పనిచేశారు. నిబద్ధత కలిగిన నాయకుడిగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఆదర్శంగా నిలిచారు. సదరు బాపన్నదొర జీవించి ఉన్నంత కాలం ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉన్నారు.

ఆయన గుర్తుగా..

ఉపాధి కల్పనా కేంద్రం



అమలాపురం రూరల్, మే 1: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్‌లో మారుమూలన ఉన్న తాండవపల్లి గ్రామానికి చెందిన పరమట వీరరాఘవులు తొలుత సర్పంచ్‌గా, ఆ తర్వాత అల్లవరం ఎస్సీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన చేపట్టిన మంత్రిత్వ శాఖ ఆధారంగా అమలాపురంలో ఉప ఉపాధి కల్పనా కేంద్రాన్ని ఏర్పాటు చేయించారు. వీరరాఘవులు 1978లో అల్లవరం ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. 1981లో అమలాపురం సమితి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన రాఘవులు అదే ఏడాది జరిగిన అల్లవరం అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అప్పటి ముఖ్యమంత్రి టి.అంజయ్యతో ఉన్న సాన్నిహిత్యంతో మత్స్య, ఉపాధి కల్పనా శాఖల మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలోనే అమలాపురంలో ఉప ఉపాధి కల్పనా కార్యాలయాన్ని మంజూరు చేయించడంతో పాటు ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత దక్కించుకున్నారు. 1983 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన రాఘవులు 1989 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అల్లవరం నుంచి గెలుపొందారు. తాండవపల్లి గ్రామం మీదుగా నేడు ఆర్టీసీ బస్సులు తిరగడం లేదు. అయితే ఆటోలు కూడా లేని ఆ రోజుల్లో ఆ గ్రామం మీదుగా ఎర్ర బస్సులను తిప్పించిన ఘనత రాఘవులుదే.

గుర్తుంచుకోండి

- ఎట్టకేలకు జనసేన గాజుగ్లాసు గుర్తు వివాదానికి తెర
- స్వతంత్ర అభ్యర్థుల గుర్తు మార్పునకు ఈసీ ఓకే
- ఇండిపెండెంట్లకు గాజుగ్లాసు కేటాయింపుపై
- కేసు దాఖలవడంతో స్పష్టత ఇచ్చిన ఎన్నికల సంఘం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ ఎన్నికల గుర్తు అయిన గాజుగ్లాసుపై ఎట్టకేలకు వివాదం వీడింది. కూటమి అభ్యర్థులు పోటీచేసే స్థానాల్లో ఇండిపెండెంట్లుగా బరిలో ఉన్న అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు కేటాయించిన వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. న్యాయస్థానంలో కేసు దాఖలవడంతో ఎన్నికల సంఘం చివరకు వెనక్కు తగ్గింది. గుర్తులను మార్చుతూ ఆదేశాలు జారీచేసింది. దీంతో అధికార పార్టీ కుతంత్రం బద్దలైనట్టయింది. కాకినాడ పార్లమెంట్ పరిధిలో జగ్గంపేట, ప్రత్తిపాడు, పెద్దాపురం, కాకినాడ సిటీ నియోజకవర్గాల్లో ఇటీవల నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో మిగిలిన అభ్యర్థుల్లో పలువురు ఇండిపెండెంట్లకు గాజుగ్లాసు గుర్తును కేటాయించడంతో వివాదం రేగింది. తాజాగా ఈ గుర్తులను ఈసీ మార్చి వేరే గుర్తులను ఇవ్వడంతో వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది.

గ్లాసుతో గందరగోళం...

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 29తో నియోజకవర్గాల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. దీంతో రిటర్నింగ్ అధికారులు ఆయా నియోజకవర్గాల్లో మొత్తం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాలను, వారికి కేటాయించిన ఎన్నికల గుర్తుతో అధికారిక పత్రం విడుదల చేశారు. అయితే ఇవి వివాదాస్పదమైంది. ప్రధానంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కొండబాబు అనే స్వతంత్ర అభ్యర్థికి అధికారులు గాజుగ్లాసు గుర్తు కేటాయించారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఇండిపెండెంట్‌గా బరిలో ఉన్న పాటంశెట్టి సూర్యకు, కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి మునగాల సాయిగోపి, పెద్దాపురంలో ఇండిపెడెంట్ అభ్యర్థి కన్నయ్యకు గాజుగ్లాసు గుర్తు కేటాయించారు. దీంతో ఇది తీవ్ర దుమారం రేపింది. టీడీపీ, జనసేన పార్టీలు పొత్తులో భాగంగా ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థులను నిలిపాయి. అందులోభాగంగా టీడీపీపోటీ చేసే స్థానంలో జనసేన పార్టీ పూర్తి మద్దతు ఇస్తోంది. అయితే ఈపార్టీ గుర్తు ఈవీఎంలో కనిపించదు. తద్వారా జనసేన పార్టీ అభిమానులు, నేతలు, కార్యకర్తలు, ఇతర ఓటర్లు గాజుగ్లాసుకు బదులు పొత్తు కాబట్టి సైకిల్ గుర్తుకు ఓటువేయాలి. కానీ అధికారులు మాత్రం గాజుగ్లాసు గుర్తును ఇండిపెండెంట్ అభ్యర్థులకు కేటాయించడం దుమారం రేపింది. తద్వారా జనసేన ఓటు బ్యాంకు టీడీపీ అభ్యర్థికి మళ్లకుండా స్వతంత్ర అభ్యర్థికి పడే ప్రమాదం ఏర్పడింది. దీంతో ఆయా నియోజకవర్గాల టీడీపీ అభ్యర్థుల్లో ఆందోళన రేగింది. అధికార వైసీపీ ఎన్నికల కుట్రపై ఎక్కడికక్కడ టీడీపీ నేతల్లో ఆగ్రహం వ్యక్తమైంది. అయితే దీనిపై ఇటీవల రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కేసు దాఖలైంది. దీంతో ఎన్నికల సంఘం బుధవారం న్యాయస్థానం ముందు జరిగిన తప్పిదాన్ని అంగీకరించింది. గాజుగ్లాసు గుర్తుకు బదులు వేరే కొత్త గుర్తులు ఇస్తామని పేర్కొంది. దీంతో సమస్యకు ముగింపు లభించింది.

ఎట్టకేలకు మార్చారు..

ఈసీ ఆదేశాలతో తాజాగా కాకినాడ పార్లమెంట్ పరిధిలోని జగ్గంపేట ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన సూర్యచంద్రకు గాజుగ్లాసు గుర్తుకు బదులు కొత్తగా 'గాజులు' చిహ్నం కేటాయించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి అయిన కొండబాబుకు గాజుగ్లాసుకు బదులు కొత్తగా ఇప్పుడు గ్యాస్ సిలెండర్ చిహ్నం కేటాయించారు. కాకినాడ సిటీ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి మునగాల సాయిగోపికి కొత్తగా నౌక గుర్తును కేటాయించారు. పెద్దాపురం ఇండిపెడెంట్ అభ్యర్థి కన్నయ్యకు బకెట్ గుర్తు కేటాయించారు. ఈ నేపథ్యంలో గుర్తుల వివాదం సమసింది. తాజా గుర్తులతో ఆయా ఇండిపెండెంట్లు ఎన్నికల బరిలో పోటీపడనున్నారు.

కోనసీమలో ఇలా..

అమలాపురం టౌన్, మే 1 : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లు రాజోలు, పి గన్నవరంలలో జనసేన పోటీచేస్తోంది. మిగిలిన అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రపురం, కొత్తపేట, మండపేట నియోజకవర్గాల్లో మాత్రం ముందుగానే కేటాయించినట్టుగానే స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తుపైనే పోటీ చేస్తారు.

గ్లాసు పోయి గ్యాస్ సిలిండర్ వచ్చె..

రాజమహేంద్రవరం, మే 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రీయ ప్రజాకాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసున్న మేడా శ్రీనివాస్ మొదట గాజుగ్లాస్ గుర్తు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. కానీ ఎన్నికల కమిషన్ ఈ గుర్తుకు సంబంధించి తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఏదైనా లోక్‌సభ పరిధిలో అసెంబ్లీ నుంచి జనసేన అభ్యర్థులు పోటీచేస్తుంటే అక్కడ లోక్‌సభ అభ్యర్థికి గాజుగ్లాసు గుర్తు కేటాయించకూడదు. ఆ మేరకు తొలుత గాజుగ్లాసు గుర్తు ఉన్న మేడా శ్రీనివాస్‌కు గ్యాస్ సిలిండర్‌ను గుర్తుగా కేటాయించారు.

ఒకే కుటుంబం

ముగ్గురు ఎమ్మెల్యేలు



కోర్పు అచ్చిమాంబ, కోర్పు వెంకట రామకృష్ణ



కోర్పు రామచంద్రరావు

కోరుకొండ, మే 1: కోరుకొండ మండలంలోని ఓ చిన్న గ్రామం నుంచి ఇప్పటికి ముగ్గురు ఎమ్మెల్యేలుగా పని చేశారు. వారందరు ఒకే కుటుంబం కావడం విశేషం. ప్రస్తుతం ఉన్న రాజానగరం నియోజకవర్గం 2009కు ముందు బూరుగుపూడి నియోజకవర్గంగా ఉండేది. అప్పట్లో 'కోర్పు' కుటుంబానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలుగా పని చేశారు. కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్పు రామచంద్రరావు 1972లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి విజయం సాధించి అసెంబ్లీకి వెళ్లారు. తదుపరి టీడీపీ ఆవిర్భవించిన తర్వాత 1994లో కోర్పు రామచంద్రరావు తమ్ముడు కోర్పు వెంకట రామకృష్ణ టీడీపీ తరపున పోటీ చేసి విజయం సాధించి అసెంబ్లీకి వెళ్లారు. తదుపరి 1999లో కోర్పు వెంకటరామకృష్ణ భార్య కోర్పు అచ్చిమాంబ టీడీపీ తరపున పోటీ చేసి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఈ విధంగా ఒకే కుటుంబానికి చెందిన కోర్పు రామచంద్రరావు, ఆయన తమ్ముడు కోర్పు వెంకట రామకృష్ణ, వెంకటరామకృష్ణ భార్య అచ్చమాంబ ఎమ్మెల్యేలుగా పనిచేశారు. వారిది ఒకే గ్రామం. ఒకే కుటుంబం కావడం విశేషం.

ప్రజల తీర్పు విలక్షణం

రాజోలు నియోజకవర్గం



అంతర్వేది ఆలయం

రాజోలు నియోజకవర్గ ఓటర్లు తీర్పు విలక్షణంగా ఉంటుంది. రాజోలు నియోజకవర్గం ఆవిర్భవించిన తొలిరోజుల్లో కమ్యూనిస్టుల కంచుకోటగా ఉండేది. తర్వాత కాంగ్రెస్ హవా నడిచింది. టీడీపీ ఆవిర్భావంతో కాంగ్రెస్ ఆధిపత్యానికి గండి పడింది. ఒక దశాబ్ద కాలం పాటు అన్ని పార్టీలు అధికారాన్ని చెలాయించాయి. కాలక్రమంలో కమ్యూనిస్టులు బలహీనపడడంతో కాంగ్రెస్, టీడీపీ పార్టీలు పోటాపోటీగా తమ అధికారాన్ని దక్కించుకున్నాయి.

రాజోలు, మే 1:

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పటి నుంచి రాజోలు నియోజకవర్గం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. 1937లో రాజోలు, అమలాపురం కలిపి ఒకే నియోజకర్గంగా ఉండేవి. ఈ ద్విసభ నియోజకవర్గం నుంచి ఒక జనరల్ అభ్యర్థి, ఒక రిజర్వుడు అభ్యర్థిని ఎన్నుకునే విధానం జరిగింది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 1952లో తొలి సాధారణ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో రాజోలు నగరం కలిపి ఒకే నియోజకవర్గంగా ఏర్పడింది. కాంగ్రెస్ అభ్యర్థిగా జనరల్ స్థానానికి ముప్పర్తి వెంకటరత్నం, రిజర్వుడు స్థానానికి బోయి భీమన్న, ప్రకాశం ప్రజాపార్టీ తరఫున జనరల్‌కు ఆకుల బులిస్వామి, రిజర్వుడుకు పాములు వెంకటరత్నం పోటీ చేశారు. వారిపై కమ్యూనిస్టు పార్టీ నుంచి పోటీ చేసిన అల్లూరి వెంకటరామరాజు జనరల్‌లోను, గంజి నాగేశ్వరరావు రిజర్వుడు స్థానంలోను విజయం సాధించారు. మద్రాసు నుంచి ఆంధ్ర రాష్ట్రం విడిపోవడంతో టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రభుత్వం ఒక్క ఓటు తేడాతో పడిపోవడం కారణంగా 1955లో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఇందుల్లోను కమ్యూనిస్టు పార్టీకి చెందిన అభ్యర్థులే మరలా విజయం సాధించారు. 1962వ సంవత్సరంలో ద్విసభ నియోజకవర్గాలు రద్దవడంతో రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం రిజర్వుడుగా ఏర్పడింది. అప్పటికే రాజోలులో కమ్యూనిస్టు ప్రభావం బాగా తగ్గిపోవడంతో కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం పెరిగింది. 1972 ఎన్నికల్లో తొలిసారిగా ఇక్కడ స్వతంత్ర అభ్యర్థిగా రాజోలు మండలం తాటిపాక గ్రామానికి చెందిన బిక్కిన గోపాలకృష్ణారావు విజయం సాధించారు. 1958, 1966లో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో సఖినేటిపల్లి మండలం గుడిమూలకు చెందిన రుద్రరాజు రామలింగరాజు ఎన్నికయ్యారు. 1967, 1971లో కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో రామలింగరాజు దేవాదాయశాఖ మంత్రిగా పనిచేశారు. 1985 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన టీడీపీ అభ్యర్థి రాజోలు మండలం చింతలపల్లికి చెందిన అల్లూరి వెంకట సూర్యనారాయణరాజు డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

ఓటర్ల వివరాలు

నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1,97,920 మంది ఉన్నారు. పురుషులు 97,807 మంది కాగా, మహిళా ఓటర్లు 1,00,112 ఇతరులు ఒకరు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు మొత్తం 205 ఉన్నాయి.

ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతుంటే.. సాగర సౌందర్యం ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తోంది.. దిండి రిసార్ట్స్ పర్యాటకులను ఆకట్టుకుంటుంటే, లైట్ హౌస్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



కీలక పదవులు

ఈ సుదీర్ఘ పాలనలో కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన రుద్రరాజు రామలింగరాజు దేవదాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1985లో సూర్యనారాయణరాజు డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. రాజోలు నియోజకవర్గంలో మైనార్టీలుగా ఉన్న క్షత్రియులు 27 ఏళ్ల పాటు పరిపాలించారు. అధికంగా ఉన్న కాపు సామాజికవర్గం ఓటర్లు శెట్టిబలిజ, ఎస్సీలు, గెలుపోటములు నిర్ణయించడంలో కీలక పాత్ర వహిస్తారు. పునర్విభజన ఫలితంగా రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలు పూర్తిగాను, మామిడికుదురు మండలంలోని ఏడు గ్రామాలు రాజోలు నియోజకవర్గ పరిధిలోకి వచ్చాయి.



లైట్‌హౌస్

సంవత్సరం	విజేత	పార్టీ
1955	అల్లూరి వెంకటరామరాజు	సీపీఐ
1962	గెడ్డం మహాలక్ష్మి	కాంగ్రెస్
1967	నయినాల గణేశ్వరరావు	కాంగ్రెస్
1972	బిక్కిన గోపాలకృష్ణారావు	స్వతంత్ర
1978	రుద్రరాజు రామలింగరాజు	కాంగ్రెస్
1983	ఏవీ సూర్యనారాయణరాజు	టీడీపీ
1985	ఏవీ సూర్యనారాయణరాజు	టీడీపీ
1989	మంగెన గంగయ్య	కాంగ్రెస్
1994	ఏవీ సూర్యనారాయణరాజు	టీడీపీ
1999	ఏవీ సూర్యనారాయణరాజు	టీడీపీ
2004	అల్లూరు కృష్ణంరాజు	కాంగ్రెస్
2009	రాపాక వరప్రసాదరావు	కాంగ్రెస్
2014	గొల్లపల్లి సూర్యారావు	టీడీపీ
2019	రాపాక వరప్రసాదరావు	జనసేన

రాజోలు రాజకీయ చరితం

నియోజకవర్గంలో 1972లో మాత్రం ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థి బిక్కిన గోపాలకృష్ణారావు గెలుపొందారు. నాలుగు పర్యాయాలు టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించి అల్లూరి వెంకటసూర్యనారాయణరాజు రికార్డు సృష్టించారు. 1952లో తొలిసారిగా ద్విసభ్య నియోజకవర్గంగా రాజోలుకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు అల్లూరి వెంకటరామరాజు 41,847 ఓట్లు, గంటి నాగేశ్వరరావు 34,668 ఓట్లతో విజయం సాధించారు. 1955లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ వారే కమ్యూనిస్టు పార్టీ తరపున గెలుపొందారు. 1962 వరకు కమ్యూనిస్టుల హవా సాగింది. ఆ ఏడాది ఏకసభ నియోజకవర్గంగా ఏర్పడి ఎస్సీలకు రిజర్వుడు చేశారు. కాంగ్రెస్‌పార్టీ తరపున పోటీ చేసిన గెడ్డం మహాలక్ష్మి 30,460 ఓట్లతో గెలుపొందారు. కమ్యూనిస్టులను మట్టి కరిపించి కాంగ్రెస్‌కు పునాది వేశారు. 1967లో జనరల్‌గా మారడంతో కాంగ్రెస్ అభ్యర్థి నయినాల గణేశ్వరరావు 17,825 ఓట్లతో విజయం సాధించారు. 1972లో స్వతంత్ర అభ్యర్థి బిక్కిన గోపాలకృష్ణారావు 37,921 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 1978లో రుద్రరాజు రామలింగరాజు 37,992 ఓట్లతో కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. 1983లో టీడీపీ ఆవిర్భావంతో ఏవీ సూర్యనారాయణరాజును ఓటర్లు గెలిపించారు. అప్పుడు ఆయనకు 36,674 ఓట్లు రాగా 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో 47,230 ఓట్లతో ఆయన ఎన్నికయ్యారు. 1989లో జరిగిన ఎన్నికల్లో రాజోలు ఓటర్లు సామాజిక మార్పును కోరుకున్నారు. దీంతో నియోజకవర్గంలో పట్టున్న సామాజికవర్గానికి చెందిన మంగెన గంగయ్య 46,413 ఓట్లు సాధించి టీడీపీ అభ్యర్థిపై విజయం సాధించి రికార్డు సృష్టించారు. 1994లో ఏవీ సూర్యనారాయణరాజును గెలిపించి టీడీపీ తన బలాన్ని నిరూపించుకుంది. ఈ ఎన్నికల్లో సూర్యనారాయణరాజుకు 48,505 ఓట్లు వచ్చాయి. 1999లో కూడా మళ్లీ సూర్యనారాయణరాజు 49,204 ఓట్లు సాధించి గెలుపొందారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ గంగయ్యకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఆ పత్యర్థి ఏపీ సూర్యనారాయణరాజుతో చేతులు కలిపారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్లూరి కృష్ణంరాజు 68,104 ఓట్లు సాధించి 28,018 ఓట్ల మెజార్టీతో నియోజకవర్గ చరిత్రలో రికార్డు సృష్టించారు.

సమస్యలు


రాజోలు మండలంలో ఉన్న డ్రైనేజీలు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. మలికిపురం మండలంలో గోదావరి తీరం వెంబడి గ్రోయిన్స్ లేకపోవడం వల్ల నదీ తీరంలోకి కొట్టుకుపోతున్నాయి. ఉప్పునీటితో లక్షలాది కొబ్బరిచెట్లు మృత్యువాత పడుతున్నాయి. సఖినేటిపల్లి మండలంలో వేసవికాలంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మురుగు కాల్వలు, పంట కాల్వలు అధ్వానంగా మారాయి. సాగునీరు అందక, వరి పొలాలు ఉప్పుకోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.




దిండి రిసార్ట్స్




అల్లూరి రామరాజు




రుద్రరాజు రామలింగరాజు




ఏవీఎస్ రాజు




అల్లూరి కృష్ణంరాజు




బిక్కిన గోపాలకృష్ణమూర్తి



గొల్లపల్లి సూర్యారావు



మంగెన గంగయ్య



రాపాక వరప్రసాద్

ఇంటర్వ్యూ

రాజాపై అభిమానం.. కూటమిపై నమ్మకం

నన్ను గెలిపిస్తాయి



- నియోజకవర్గంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి
- వైసీపీ హయాంలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం
- ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజల్లో అనూహ్య స్పందన
- ప్రత్తిపాడు అసెంబ్లీ కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజా

ప్ర. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం ఎలా సాగుతోంది?

జ. ఎన్నికల ప్రచారం కోలాహలంగా సాగుతోంది. ఎక్కడకు వెళ్లినా ఆప్యాయంగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, యువత, రైతులు ప్రచారంలో అండగా ఉండి ముందు ఉంటున్నారు. అన్నివర్గాల ప్రజల సహకారంతో ఎన్నికల ప్రచారం ప్రభంజనంలా సాగుతోంది.

ప్ర. ఏ వర్గాల ప్రజలు ఎలా స్పందిస్తున్నారు?

జ. స్పందన అద్భుతం. గడిచిన ఐదేళ్లలోను అవినీతి అరాచక పాలనకు విసుగు చెంది ఉన్న ప్రజలు టీడీపీ కూటమి సారథ్యంలో నూతనంగా ఏర్పడే ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారు. విద్యుత్, బస్‌చార్జీలు, పెట్రో ధరలు, గ్యాస్ ధరలు పెరగడం, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటడంతో పన్నులు గుదిబండగా మారి ప్రజలు కూటమి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు.

ప్ర. మీకున్న అవకాశాలేంటి? ఎందుకంత ధీమా?

జ. ఒకవైపు ప్రజల్లో రాజాపై అభిమానం, మరోవైపు ప్రజలకు కూటమిపై అపారనమ్మకం. ఈ రెండింటితో నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమైంది. నా భర్త దివంగత వరుపుల రాజా నిత్యం ప్రజల్లోనే ఉన్నారు. దీనివల్ల ప్రజల్లో ఆయనపై ప్రత్యేక అభిమానం నెలకొంది. కూటమిపైనా నమ్మకం పెరిగింది. ఈ రెండు నా విజయానికి తోడ్పడనున్నాయి.

ప్ర. ఇక్కడ మెజార్టీ వర్గాల కోసం మీరేమి చేయబోతున్నారు?

జ. నియోజకవర్గ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయ రంగమే. ఇక్కడి శివారు పంట పొలాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేయడమే నా లక్ష్యం. దెబ్బతిన్న రహదారులను పునర్నిర్మిస్తాం. ప్రజలకు తాగునీటితోపాటు ఇతర మౌలిక వసతులు కల్పించి గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

ప్ర. గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయం ఏంటి?

జ. వైసీపీ పాలనలో నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు తప్ప అభివృద్ధి లేదు. నియోజకవర్గంలోని ఏలేరు, సుబ్బారెడ్డిసాగర్, చంద్రబాబుసాగర్ వంటి ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేశారు. కనీసం కాలువల అభివృద్ధి జరగలేదు.

ప్ర. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఏం చేయబోతున్నారు?

జ. ప్రజల ఆకాంక్ష మేరకు ఇరిగేషన్ ప్రాజెక్టుల అభివృద్ధి, రహదారులు, ఇళ్ల స్థలాలు, గృహనిర్మాణం, విద్యవైద్యరంగాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారిస్తాం. అన్నిప్రాంతాల అభివృద్ధిపై ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటాం.

ప్ర. గెలిచాక ఏ సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యమిస్తారు?

జ. వ్యవసాయరంగ అభివృద్ధితోపాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పనకు గురి చేస్తా. మహిళలు, నిరుద్యోగులు, యువతకు లబ్ధి చేకూరేలా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం.

ప్ర. కూటమి పార్టీల సహకారం ఎలా ఉంది?

జ. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులంతా సమన్వయంతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. విజయమే లక్ష్యంగా ప్రచారంలో దూసుకువెళుతున్నారు.

ప్ర. ప్రచారంలో మీ కుటుంబసభ్యుల సహకారం ఎలా ఉంది?

జ. నా భర్త తోబుట్టువులు, కుటుంబసభ్యులు ఎంతో సహకరించి ప్రచారం చేస్తున్నారు. నా కుమారుడు సాయితర్షిత్, కుమార్తె సత్యమాధురి కూడా కూటమి సభ్యులతో ప్రచారంలో పాల్గొంటున్నారు.

ప్ర. మీ పార్టీ ఎన్నికల హామీపై జన స్పందన ఏంటీ?

జ. కూటమి ఎన్నికల మేనిఫెస్టోపై అనూహ్య స్పందన వచ్చింది. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేలా హామీలు చేర్చడంతో ప్రజల నమ్మకం పెరిగింది.

హీరో వైష్ణవ్‌తేజ్ ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైష్ణవ్‌తేజ్, సుధీర్, గిరీష్‌వర్మ

కొత్తపల్లి, మే 1: కూటమి పిఠాపురం అభ్యర్థి పవన్‌కల్యాణ్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తారని ఉప్పెన సినిమా హీరో వైష్ణవ్‌తేజ్ అన్నారు. కొత్తపల్లి మండలంలో బుధవారం పలు గ్రామాల్లో నిర్వహించిన రోడ్డుషోలో దారి పొడవునా మహిళలు మంగళ హారతులు పట్టారు. కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో గజమాలలతో వైష్ణవ్‌తేజ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇసుకపల్లి, నాగులాపల్లి, రమణక్కపేట, శ్రీరాంపురం గ్రామాల ప్రధాన కూడళ్లలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన ప్రసంగించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని కాపాడటం కోసం పవన్ కూటమితో ముందుకు వచ్చారని, పవన్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎటువంటి స్వార్థం లేని వ్యక్తిని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపాలని అన్నారు. తద్వారా నియోజకవర్గమే కాకుండా రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని చెప్పారు. కొత్తపల్లి మండలంలో నిర్వహించిన రోడ్‌షోలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణం రాజు, టీడీపీ యువ నాయకుడు గిరీష్‌వర్మ, బుల్లితెర నటులు సుడిగాలి సుధీర్, గెటప్ శ్రీను పాల్గొన్నారు.



చిన్నారికి షేక్ హ్యాండ్ ఇస్తున్న వైష్ణవ్‌తేజ్

మద్యం కేసులపై అన్ని కోణాల్లో దర్యాప్తు

కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్



తాటిపర్తిలో పర్యటిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్, మే 1: పిఠాపురం పట్టణంలోని మూడుచోట్ల, మండలంలోని కుమారపురంలో ఒక చోట భారీగా పట్టుబడిన మద్యానికి సంబంధించి నాలుగు కేసులు నమోదు చేయగా, వాటిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడించారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తి, చినజగ్గంపేట గ్రామాల్లో బుధవారం సాయంత్రం పర్యటించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో సెబ్ అధికారులు నమోదు చేసిన రెండు కేసుల్లో ఇద్దరు నిందితులను అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు. దీని వెనుక ఎవరున్నారు, ఎక్కడ నుంచి మద్యం వచ్చింది, వాటిని ఎవరి కోసం ఎవరు తీసుకువచ్చారు తదితర అంశాలపై దర్యాప్తు సాగిస్తున్నామని వివరించారు. దీనిపై లింకులు ఎంత వరకూ వెళతాయో అక్కడ వరకూ దర్యాప్తు సాగుతుందని తెలిపారు. నకిలీ మద్యమా, గోవా తయారీ మద్యమా తదితర అంశాలను తెలుసుకునేందుకు మద్యం శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపామని, రిపోర్టులు వచ్చేందుకు 10-15 రోజులు సమయం పడుతుందని చెప్పారు. దర్యాప్తు సరైన మార్గంలోనే కొనసాగుతోందని చెప్పారు. వివరాలు బయటకు వస్తే దర్యాప్తుకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. మూడు రోజులు క్రితం చినజగ్గంపేటలో వైసీపీ నాయకునికి చెందిన భవనంలో మద్యం నిల్వలు ఉన్నాయని వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలకు వచ్చిన అధికారులు తనిఖీ చేయకపోవడాన్ని ప్రస్తావించగా, సీ విజిల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

వైసీపీ కార్యకర్తల కవ్వింపు చర్యలు

టీడీపీ ర్యాలీకి అడుగడుగునా అడ్డంకులు



టీడీపీ కార్యకర్తలను అడ్డుకుంటున్న వైసీపీ కార్యకర్తలు

తాళ్లరేవు, మే 1: టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు బుధవారం ర్యాలీగా గాడిమొగ వెళ్లగా భైరవపాలెంకు చెందిన వైసీపీ కార్యకర్తలు కొందరు బైక్‌లపై పార్టీ జెండాలతో ర్యాలీగా ఎదురుగావస్తూ టీడీపీ ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకున్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. దీంతో టీడీపీ వైసీపీ కార్యకర్తల మధ్య ఉద్రిక్తలు చోటు చేసుకున్నాయి. వైసీపీ కార్యకర్తలు పోటీగా రెచ్చిపోయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నేతలు గాడిమొగ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ముందుగానే అనుమతిని పొందారు. వైసీపీ ప్రచారానికి ఎటువంటి అనుమతి లేకపోయినా టీడీపీ ప్రచారన్ని అడ్డుకునేందుకు వైసీపీ కార్యకర్తలు ప్రయత్నించారు. కోరింగ ఎస్‌ఐ ఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని టీడీపీ ఎన్నికల ప్రచారానికి బందోబస్తు నిర్వహించారు. టీడీపీ ఎన్నికల ప్రచారానికి ముందుగా వైసీపీ కార్యకర్తలు పార్టీ జెండాలతో గ్రామాల్లో మోటారు సైకిల్‌పై రెచ్చగొడుతూ తిరిగేవారు. పెదవలసల గ్రామంలోకి టీడీపీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం వెళుతుండగా మాజీ సర్పంచ్ వైసీపీ నేత లంకే రాముడు తన అనుచరులతో అడ్డుకున్నారు. దీంతో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య వివాదం జరిగింది. కోరింగ పోలీసులు వైసీపీ కార్యకర్తలను పక్కకు పంపించి టీడీపీ ప్రచారాన్ని గ్రామంలోకి పంపించారు. గాడిమొగ, పెదవలసల, లక్ష్మీపతిపురం, బాబానగర్, గోపాలపురం, తిమ్మరాజపురం, చినవలసల గ్రామాల్లో ఉమ్మడి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబుకు ప్రజలంతా హారతులతో బ్రహ్మరథం పట్టారు. వైసీపీ కార్యకర్తలు మత్స్యకార గ్రామాల్లో అడుగడుగునా ఆటంకాలు కల్పించేందుకు ప్రయత్నించినా టీడీపీ ప్రచారం విజయవంతం కావడం గమనార్హం.

సుడిగాలి సుధీర్, గెటప్ శ్రీను పూజలు



పూజలు నిర్వహిస్తున్న సుధీర్, గెటప్ శ్రీను

పిఠాపురం, మే 1: పిఠాపురంలోని ఆలయాల్లో సినీనటులు సుడిగాలి శ్రీధర్, గెటప్ శ్రీనులు బుధవారం పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం, పాదగయ క్షేత్రంలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్‌కల్యాణ్ లక్షకు పైగా మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. తాము నటులుగా ఇక్కడకు రాలేదని, పవన్‌కల్యాణ్ అభిమానులుగా ఇక్కడకు వచ్చామని తెలిపారు. తాము చిన్నప్పటినుంచి మెగా అభిమానులమని అన్నారు. ఏపదవి లేకుండా పవన్ తన సొంత నిధులు వెచ్చించి అందరినీ ఆదుకుంటున్నారని తెలిపారు. పవన్ ఎమ్మెల్యే అయితే పిఠాపురం టెంపుల్ సిటీగా అభివృద్ధి చెందుతుందన్నారు. తాము నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు.

జిల్లాలో ఓటరు స్లిప్‌ల పంపిణీ: కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), మే 1: జిల్లాలో ఓటరు స్లిప్‌ల పంపిణీ బీఎల్‌వోల ద్వారా జరుగుతోందని కలెక్టర్ నివాస్ తెలిపారు. రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎంల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా చేశామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి సమస్యలుంటే ఎన్నికల పరిశీలకులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈనెల 4 నుంచి 8 వరకు పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలన్నారు. మద్యం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై తమకు ఫిర్యాదు చేయాలని కాకినాడ డిప్యూటీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జేఎన్‌టీయూకేలో కౌంటింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్‌లోని మీడియా సమాచార కేంద్రం, ఎంసీఎంసీ కంట్రోల్‌రూంను జిల్లాఎన్నికల పరిశీలకులు రాజేశ్ సందర్శించారు. జిల్లాస్వీప్ అంబాసిడర్ యశస్వి కొండేపూడి రూపొందించిన ఓటే మన ఆయుధం గీతాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈసారి అన్ని వర్గాలను కలుపుకొని కాపు కాయాలి

- కాకినాడ పార్లమెంట్ జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



మహిళల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ సిటీ, మే 1: ఈసారి అన్ని సామాజికవర్గాలను కలుపుకొని కాపు కాయాలని కాకినాడ పార్లమెంట్ జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. కాకినాడ సూర్యకళామందిరంలో కాపు సామాజికవర్గ ఆత్మీయ సమావేశం నల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ పదిరోజులు కష్టపడితే విజయం మనకు అందుతుందన్నారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కాపు సామాజికవర్గం జనసేనాని అనుసరిస్తున్న విధానంలో పయనించాలన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబు మాట్లాడుతూ కాపు సామాజికవర్గానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీకి చెందిన వారందరూ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. కాకినాడ సిటీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు మాట్లాడుతూ బలమైన సామాజికవర్గానికి తెలివైన ఆలోచన కలిగిన మాజీ సీఎం చంద్రబాబు, సుస్థిరతో ఉండే పీఎం మోదీ కలయిక తిరుగులేనిదన్నారు. కాపునాయకులు వరుపుల తమ్మయ్యబాబు, సుంకర తిరుమల కుమార్, రావిపాటి రామ్‌గోపాల్, పోతుల విశ్వం, కరెడ్ల గోవిందు, నల్లా అజయ్, దాసరి కిరణ్, జానపాముల నాగబాబు, గంజి గోపి, సీతారామ్, దుగ్గన బాబ్జి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళలకు భద్రత జనసేన పార్టీ ద్వారానే: తంగెళ్ల

మహిళలకు భద్రత జనసేన పార్టీ ద్వారానే కలుగుతుందని కాకినాడ పార్లమెంట్ జనసేన కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. మహిళా అభివృద్ధికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. బుధవారం కాకినాడ సూర్యకళామందిరంలో మహిళలతో ఆత్మీయ సమావేశం జనసేన ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉదయ్ మాట్లాడుతూ మహిళలపై దాడులు, అరాచకాలు జరుగుతున్నా వాటిని అరికట్టడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలకు భద్రత కల్పించే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. సిటీ కూటమి అభ్యర్థి వనమాడి మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్, చంద్రబాబు, మోదీల సుస్థిర నాయకత్వానికి మద్దతు పలకాలన్నారు. జనసేన నేత కె.నాగబాబు సతీమణి పద్మ, మహిళా నేతలు సుంకర పావని, కడలి ఈశ్వరి, పెండెం శ్రీదేవి పాల్గొన్నారు.



కాపుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్



కూటమి ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న వేదపండితులు

తంగెళ్లకు గజమాలతో సత్కారం

కాకినాడలోని వేద పండితులు కాకినాడ పార్లమెంట్ కూటమి పార్లమెంట్ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. కాకినాడ శ్రీనగర్, శశికాంత్ నగర్‌ల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాల్లో ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయనను గజమాలతో సత్కరించి మద్దతు తెలిపారు.

మత్తు ఇంజక్షన్లతో పట్టుబడ్డ డ్రగిస్ట్

కాకినాడ క్రైం, మే 1: డ్రగ్స్‌కు బానిసైన ఓ వ్యక్తి కాకినాడ జీజీహెచ్‌లో మత్తు ఇంజక్షన్లను దొంగిలిస్తూ పట్టుబడ్డాడు. కాకినాడకు చెందిన 42ఏళ్ల వయస్సు కలిగిన ఓ వ్యక్తి డ్రగ్స్‌కు బానిసయ్యాడు. ఈ క్రమంలో అతడు చాలాకాలంగా జీజీహెచ్‌లో రోగులు, క్షతగాత్రులకు నొప్పి ఉపశమనానికి ఇచ్చే సడేషన్ ఇంజక్షన్లను దొంగిలిస్తూ వాటిని ఉపయోగిస్తూ డ్రగ్గిస్ట్‌గా మారాడు. ఈ క్రమంలో ఆ వ్యక్తి బుధవారం క్యాన్సర్ వార్డులోకి చొరబడి అక్కడ పేషెంట్లకు ఇచ్చేందుకు భద్రపరిచిన అవిల్ ఇంజక్షన్లను తస్కరిస్తుండగా అక్కడ సిబ్బంది గమనించి సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించారు. అనంతరం ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది అతని వద్ద నుంచి ఇంజక్షన్లను స్వాధీనపరచుకుని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు.

కాంగ్రెస్ పార్టీకి పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజీనామా

కాకినాడ సిటీ, మే 1: కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అనేక కార్యక్రమాలు చేపట్టి 15ఏళ్లుగా పార్టీకి చిత్తశుద్ధితో సేవలందించిన తనకు టిక్కెట్ కేటాయించకుండా అన్యాయం చేశారని, అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ నేతల ఏకపక్ష నిర్ణయంతో తన రాజకీయ భవిష్యత్తు దెబ్బతిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటరమణ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం కాకినాడలోని వెంకీ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో టిక్కెట్ ఇస్తామని గతసారి హామీ ఇచ్చారన్నారు. ఈసారి తనకు ఇవ్వకుండా వేరే వ్యక్తికి ఎవరి ప్రయోజనం కోసం ఇచ్చారని ప్రశ్నించారు. పార్టీకోసం కష్టపడిన తనను గుర్తించనందునఆవేదన చెందుతూ కాంగ్రెస్ పార్టీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని, ఆ లేఖను పీసీసీకి పంపానని తెలిపారు. త్వరలో జనసేనాని పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరతున్నానని వెల్లడించారు.

శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే



జిల్లా టీడీపీ కార్యాలయంలో మేడే జెండా ఎగుర వేసిన కొండబాబు

కాకినాడ సిటీ, మే 1: శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే అని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి మేడే జెండా బుధవారం ఆయన ఎగురవేశారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ దేశం బాగుపడాలంటే కార్మికుల శ్రమే కీలకమన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అన్ని వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపిందన్నారు. రాబోయే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంలో శ్రామికవర్గాలను ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు గదుల సాయిబాబు, సబ్బతి ఫణేశ్వరరావు, గుజ్జు లక్ష్మణరావు, మల్లాడి గంగాధరం, పసుపులేటి వెంకటేశ్వరరావు, రేవు సురేష్, పాలెపు ధర్మారావు, శేరు శ్రీను, బలగం పరశురామ్ పాల్గొన్నారు.

- కాకినాడ సిటీ కూటమి అభ్యర్థి కొండబాబు

జోరుగా కొండబాబు కుటుంబీకుల ప్రచారం

కాకినాడ సిటీ, మే 1: కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబును సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఆయన కుటుంబసభ్యులు బుధవారం జోరుగా ప్రచారం సాగించారు. స్థానిక 16వ డివిజన్‌లో కొండబాబు కుమారుడు వనమాడి హేమంత్‌కుమార్, స్థానిక 12వ డివిజన్‌లో ఆయన కోడలు డాక్టర్ వనమాడి హనీషా, స్థానిక 32వ డివిజన్‌లో కొండబాబు అన్న కుమారుడు వనమాడి శివప్రసాద్ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతిఒక్కరినీ పలకరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కొండబాబును, గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజాసంక్షేమ పాలన కూటమి అధికారం తోనే సాధ్యమన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాలంటే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం రావాలన్నారు. కూటమి ప్రభుత్వంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు, నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల సునీత రమేష్, సంగాని చిన్ని, రిక్కాలక్ష్మి, మల్లాడిచిన్న, తోటరెడ్డి, కోనాడ ప్రకాష్, సీకోటి శ్రీనివాస్, గొర్రెల గోపి, తుమ్మల కొండలరావు పాల్గొన్నారు.



12వ డివిజన్‌లో ప్రచారం సాగిస్తున్న డాక్టర్ వనమాడి హనీషా



16వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న వనమాడి హేమంత్‌కుమార్

'ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు'

సర్పవరం జంక్షన్/పెద్దాపురం, మే 1: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రచారాలు నిర్వహించుకోవాలని, నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎన్నికల పరిశీలకులు రాజేష్ జోగ్‌పాల్ స్పష్టం చేశారు. బుధవారం సర్పవరం జంక్షన్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆర్వో ఇట్ల కిషోర్ అధ్యక్షతన పోలింగ్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అలాగే జోగ్‌పాల్ పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు.

బలహీన వర్గాల అభివృద్ధే ఎజెండా

ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ





జగ్గంపేట: జ్యోతుల నెహ్రూకు హారతి ఇస్తున్న మహిళ, ప్రచారం నిర్వహిస్తున్న జ్యోతుల నెహ్రూ, టీడీపీలోలో చేరినవారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న నెహ్రూ

జగ్గంపేట, మే 1: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం, అభివృద్ధి, బలహీన వర్గాల అభివృద్ధే ఎజెండాగా మేనిఫెస్టో రూపొందించారని జగ్గంపేట అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం మామిడాడ, ఇర్రిపాకలో బుధవారం వందలాది మందిజన నీరాజనాలతో మహిళలు, మంగళహారతులతో చైతన్య రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెహ్రూ మాట్లాడుతూ మేనిఫెస్టోలో అన్ని వర్గాలకు సముచిత స్థానం లభించిందన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు అండగా ఉన్నారని, బీసీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎస్‌వీఎస్ అప్పలరాజు, బస్వా చిన్నబాబు, జ్యోతుల సత్యమూర్తి, జ్యోతుల ఏసుబాబు, పెంటకోట సత్యనారాయణ, వేగి రామకృష్ణ, దేశెట్టి శ్రీనివాస్, దాడి వెంకటేశ్వరరావు, బొడ్డేటి సుమన్, మద్దాల దుర్గాబాబు, అల్లు రామరాజు పాల్గొన్నారు.

ఓటు బ్యాంకు కోసం ఆలోచించే వ్యక్తి జగన్

సీఎం జగన్ ఓటు బ్యాంకు కోసం ఆలోచించే వ్యక్తి, సంక్షేమ పథకాల కోసం ఆలోచించడని జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. కూటమి నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలందరికీ చేరువైందన్నారు. వైసీపీ మేనిఫెస్టో దాని ముందు తేలిపోయిందని ఆయన తెలిపారు. జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో జ్యోతుల నెహ్రూను నియోజకవర్గ గాండ్ల తెనికుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నెహ్రూను ఎమ్మెల్యేగా, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు మన కులస్తులందరూ సహకరించాలని రాష్ట్ర గాండ్ల సంక్షేమ సంఘం తరుపున రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెబ్బిలి రవికుమార్ కోరారు. రాష్ట్ర అధ్యక్షులు పేరూరు అర్జునరావు, ఉపాధ్యక్షులు పేరూరి బాబురావు, రాష్ట్ర సాధికార కమిటీ పార్లమెంట్ మెంబర్ పాలిశెట్టి రాజు, పెద్దాపురం జనసేన ఉపాధ్యక్షులు పారేపల్లి సూరిబాబు పాల్గొన్నారు.

నెహ్రూకు రిక్షా సంఘం మద్దతు

జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో జగ్గంపేట మూడు చక్రాల లోడ్ రిక్షాల శ్రీ గణేష్ దుర్గా రావులమ్మ రిక్షా సంఘం ప్రెసిడెంట్ పిల్లి అప్పారావు, సెక్రటరీ పాలిక దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూకు మద్దతు తెలియజేసి ఎన్నికల్లో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

నెహ్రూ సమక్షంలో టీడీపీలో చేరిక

జగ్గంపేట మండలం మామిడాడ గ్రామ మాజీ సర్పంచ్ వేగి రాంబాబు వైసీపీకి రాజీనామా చేసి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎస్‌వీఎస్ అప్పలరాజు, పెంటకోట సత్యనారాయణ, వేగి రామకృష్ణ, దేశెట్టి శ్రీనివాస్, దాడి వెంకటేశ్వరరావు, బొడ్డేటి సుమన్ ఉన్నారు. గోకవరంలో అశేష జనవాహినితో మహిళా హారతుల నీరాజనాలతో జ్యోతుల నెహ్రూ రోడ్‌షో జోరుగా సాగింది.

కిర్లంపూడి: జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కుమార్తె తోట సునీత జగపతినగరంలో ప్రచారం నిర్వహించారు. నెహ్రూకు సైకిల్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్‌కు గాజుగ్లాస్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం

జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు

పలుచోట్ల మే డే వేడుకలు

పిఠాపురం, మే 1: రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం కార్మికులపై పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించిందని జనసేన ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు విమర్శించారు. పిఠాపురం పట్టణంలోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన మే డే వేడుకల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన నేతలు శంకరగౌడ్, శశిధర్, చల్లా లక్ష్మి, రమణ, సురేష్, సతీష్, చిన్నబాబు, లాజర్‌బాబు, రంగబాబు పాల్గొన్నారు.

కాకినాడ సిటీ: సాంబమూర్తినగర్‌లో బుధవారం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరిరాజు ఆధ్వర్యంలో మేడే వేడుకల్లో కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: కార్పెంటర్లు, తాపీమేస్త్రీ సంఘాలు, సీపీఐ (ఎంఎల్) వినోద్ మిశ్రాపార్టీ, తొట్టి రిక్షా యూనియన్, ఆటో యూనియన్‌ల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మూది నారాయణస్వామి పాల్గొన్నారు.

పెద్దాపురం: పెద్దాపురం మండలం పులిమేరులో రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు.

జగ్గంపేట: జగ్గంపేటలోని రామవరం శివారు భగత్‌సింగ్ నగర్ కాలనీలో మేడే ఎర్రజెండాలు కామ్రేడ్ ఏసు ఎగురవేశారు. జగ్గంపేట రంగవల్లినగర్‌లో ఏపీఆర్‌సీఎస్ జెండాను సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకులు ఆవిష్కరించారు.

తొండంగి: తొండంగి మండలం ఎ.కొత్తపల్లిలో జరిగిన కార్యక్రమంలో కార్మిక సంఘాల తుని ఏరియా కన్వీనర్ శివకోటి రాజు మేడే పతాకాన్ని ఆవిష్కరించారు.

సర్పవరం జంక్షన్: కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలో ప్రోగ్రెసివ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.

'పేద విద్యార్థులను ప్రోత్సహిస్తాం'

కాకినాడ రూరల్, మే 1: ప్రతిభ గల ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించడమే స్పృహ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ ట్రస్ట్ (సీట్) లక్ష్యమని పాఠశాల విద్య అదనపు సంచాలకులు డాక్టర్ దుక్కిపాటి మధుసూదనరావు తెలిపారు. కాకినాడ గీతం పాఠశాలలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్‌లో 100శాతం స్కాలర్‌షిప్‌తో చదివించేందుకు 2023-24లో పదోతరగతి ఉత్తీర్ణులై 525 మార్కులుపైబడి సాధించిన విద్యార్థుల నుంచి ఉచిత ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతున్నామన్నారు. విద్యార్థులు స్పృహ ట్రస్ట్ ద్వారా ఇవ్వబడిన గూగుల్ లింక్ నందు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. ఈనెల 5 వరకూ దరఖాస్తుచేసుకోవచ్చని, 11న రాజమహేంద్రవరం సీతానగరం రోడ్డులోని తిరుమల పాఠశాలలో నిర్వహించే పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. ఇంటర్ తరువాత ఐఐటీ, ఎన్‌ఐటీ, జేఎన్టీయూ,ఎయిమ్స్, జిప్‌మర్ వంటి జాతీయస్థాయి ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల్లో చదివేటప్పుడు కూడా స్కాలర్‌షిప్‌లు అందజేస్తామని తెలిపారు. వివరాల కోసం విద్యార్థులు 9959507507 నెంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

'జగన్ డ్రామా మురిగిపోయింది'

పిఠాపురం, మే 1: కోడికత్తి డ్రామాతో ఒకసారి, బాబాయ్ గొడ్డలిపోటు డ్రామాతో మరోసారి సానుభూతి డ్రామాలు ఆడిన జగన్ ముచ్చటగా మూడోసారి ఆడిన గులకరాయి డ్రామా ఫేక్‌గా మారి మురిగిపోయిందని జనసేన ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు అన్నారు. పిఠాపురం మండలం విరవాడ గ్రామానికి చెందిన పలువురు బుధవారం జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడారు.

'బ్రాహ్మణ జాతిని తాకట్టు పెట్టొద్దు'

కాకినాడ సిటీ, మే 1: బ్రాహ్మణులను చిన్నచూపు చూస్తూ, వారిపై దాడులకు పాల్పడుతూ హిందూ సంప్రదాయాలకు తిలోదకాలిస్తున్న వైసీపీకి మద్దతు తెలపడం సరికాదని, పార్టీల ముసుగులో బ్రాహ్మణ జాతిని తాకట్టు పెట్టొద్దని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కాకినాడ పార్లమెంట్ కన్వీనర్ హోతా రవి విలేకర్ల సమావేశంలో హెచ్చరించారు.

మత్స్యకారుల అభివృద్ధికి టీడీపీ పెద్దపీట : దాట్ల



గాడిమొగలో బుచ్చిబాబుకు హారతి ఇస్తున్న మహిళ

తాళ్లరేవు, మే 1: టీడీపీ అధికారంలోకి రాగానే మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట వేసి కృషి చేస్తుందని ముమ్మిడివరం కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులకు సబ్సిడీలు, చేపలవేటకు సంబంధించిన పరికరాలను అందించలేదన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే గతంకంటే నష్టపరిహారం అదనంగా ఇప్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కామాడి గోవలక్ష్మిమాతరాజు, ఎంపీటీసీ వనమాడి వేణినూకరాజు. మల్లాడి పేర్రాజు, లంకే వీరబాబు, లంకే నూకరాజు, మల్లాడి ధర్మారావు, పోతాబత్తుల కృష్ణ, బ్రహ్మం, కొప్పాడి ధర్మారావు ఉన్నారు. కోరింగ పంచాయతీ పెద్దబొడ్డువెంకటాయపాలెనికి చెందిన రేకాడి వీరబాబు, సత్తిబాబుల ఆధ్వర్యంలో అగ్నికులక్షత్రియులు వైసీపీ కార్యకర్తలు 25మంది తాళ్లరేవు టీడీపీ కార్యాలయంలో టీడీపీలో చేరారు. సుంకరపాలెం టీడీపీ నేతలు మోపూరి శ్రీనివాసకిరణ్, మోపూరి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 50దళిత కుటుంబాలు టీడీపీలో చేరగా దాట్ల టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీ, జనసేన అధినేతలైన చంద్రబాబు, పవన్ ఫోటోలకు గోపాలపురంలో టీడీపీ, జనసేన మహిళలు పాలాభిషేకం చేశారు. కూటమి అభ్యర్థి దాట్ల, మాజీ జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, మాజీ ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి, మహిళావిభాగం జిల్లా అధ్యక్షురాలు పెమ్మాడి కృష్ణవేణి, వెంటపల్లి ఉమామహేశ్వరి, బొడ్డు రాజేశ్వరి, పితాని హేమలత పాల్గొన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే జీవనోపాధి కోల్పోయిన లిక్కర్ వర్కర్స్‌కు ఉపాధిని కల్పించాలని లిక్కర్ యూనియన్ వర్కర్స్ సభ్యులు బుచ్చిబాబుకు మురమళ్ల పార్టీ కార్యాలయంలో వినతి అందించారు. స్టేట్ యూనియన్ అధ్యక్షుడు జవ్వాది తాతాజీ, యూనియన్ సభ్యులు ఉన్నారు.

ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు : ఎస్పీ

గొల్లప్రోలు రూరల్, మే 1: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పోలీసుశాఖ తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. గొల్లప్రోలు మండలం తాటిపర్తి, చినజగ్గంపేట గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించారు. తాటిపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువకులతో కలిసి ఎస్పీ క్రికెట్ ఆడారు. ఎస్పీ వెంట గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ తదితరులు ఉన్నారు.

కూటమి మేనిఫెస్టోకు పూజలు



పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, మే 1: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విడుదల చేసిన ప్రజాగళం మేనిఫెస్టోకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో పిఠాపురం జైగణేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. గణేష్ మూలవిరాట్టు ముందు మేనిఫెస్టోను ఉంచి పూజలు జరిపారు. అనంతరం కోటగుమ్మం సెంటర్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. వర్మ మాట్లాడుతూ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు.

టీడీపీలో చేరికలు

పిఠాపురం రూరల్, మే 1: పిఠాపురం మండలం వెల్దుర్తిలో వైసీపీకి చెందిన సోము నారయ్య, రాంబాబు, ముసిలి మిత్రబృందం 50మంది టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. గ్రామ సర్పంచ్ సూర్నీడి సూర్యప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు సకుమళ్ల గంగాధర్, ఉలిశెట్టి ఆనంద్, ఇనకొండ రంగారావు, పాలపర్తి అబ్బులు, ఉలిశెట్టి నాగబాబు, వెనుగంటి బుజ్జియ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్

పెద్దాపురం కూటమి అభ్యర్థి చినరాజప్ప




పెద్దాపురంలో టీడీపీలోకి చేరినవారితో కూటమి చినరాజప్ప, తిరుపతిలో ప్రచార కార్యక్రమంలో చినరాజప్ప

పెద్దాపురం, మే 1: ఒక్క అవకాశం ఇవ్వండని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అనంతరం తన విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని టీడీపీ కూటమి పెద్దాపురం అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక సుధా కాలనీలో ఉన్న క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం జరిగిన టీడీపీలో చేరికలో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా చినరాజప్ప సమక్షంలో సామర్లకోట 14వ వార్డుకు చెందిన పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాజప్ప మాట్లాడుతూ జగన్ చేతకాని పాలనతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు, టీడీపీ కూటమి అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు అడబాల కుమారస్వామి, యార్లగడ్డ రవిచంద్రప్రసాద్ పాల్గొన్నారు.

అలాగే మండలంలోని తిరుపతి గ్రామంలో కూటమి అభ్యర్థి రాజప్ప ప్రచారం చేపట్టారు. ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆయనకు హారతులు ఇచ్చారు. అనంతరం రాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకోసం ఎప్పుడూ తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. మళ్లీ కూటమి అధికారం చేపట్టడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు మెరుగుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీఏఈ నేత విత్తనాల వెంకటరమణ, టీడీపీ నేతలు కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి), మొయిళ్ల కృష్ణమూర్తి, పేరుపురెడ్డి చంద్రశేఖర్, తుమ్మల నాని, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రపంచ దేశాలకే ఆదర్శం

సామర్లకోట, మే 1: చంద్రబాబు విజన్ ప్రపంచ దేశాలకే ఆదర్శ ప్రాయమని పెద్దాపురం కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. బుధవారం సామర్లకోటలో విలేకరులతో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ జే బ్రాండ్ మద్యంతో నిరుపేదల జీవితాలు గాలిలో కలిసిపోయి ఎందరో మహిళలు తాళిబొట్టుకు దూరమయ్యారన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ల్యాండ్ చట్టంతో రైతుల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. టీడీపీ అధికారంలోకి రాగానే అటువంటి చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. రూ.12లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. 2019లో బాబాయి గొడ్డలి పోటు, కోడికత్తి, ఇప్పుడు గులకరాయి అంటూ జగన్‌రెడ్డి డ్రామాలాడుతున్నారన్నారు. కొత్తపరిశ్రమలు రావు, ఉన్నవి పక్క రాష్ట్రాలకు వెళ్లగొట్టారు, ఉద్యోగాలు లేవు, ఉద్యోగులకు నెలకు సరిగా జీతాలు రావు, సీపీఎస్ రద్దు లేదు, మద్యనిషేధం లేదు, ఉచితంగా దొరికే ఇసుకకు డిమాండ్ పెంచి దోచుకుతింటున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారన్నారు. అంబేడ్కర్ విదేశీ విద్యకు ఆ పేరు తీసేసి జగన్ పేరు పెట్టుకున్నారన్నారు. అంటే అంబేడ్కర్ కన్నా జగన్ గొప్పవాడా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ పేరు పునరుద్ధరిస్తామన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో మహిళలకు, బీసీలకు, ఎస్సీలకు, యువకులకు ప్రకటించిన పథకాలు సమగ్రంగా అమలుచేస్తామని ఎమ్మెల్యే చినరాజప్ప చెప్పారు.

గొంచాలలో విస్తృత ప్రచారం

సామర్లకోట, మే 1: సామర్లకోట మండలం గొంచాల గ్రామంలో బుధవారం సాయంత్రం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పార్టీల నాయకులు ఇంటింటా ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. పెద్దాపురం అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్, టీడీపీ మండలాధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, బీజేపీ ఇన్‌చార్జి విత్తనాల వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రంలో అరాచక వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకే కూటమిగా ఏర్పడి ప్రచారంలో ముందుకెళుతున్నట్లు వారు చెప్పారు. పెద్దాపురం అసెంబ్లీ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌లను సైకిల్, గాజుగ్లాసు గుర్తులపై ఓట్లేసి గెలిపించాలని వారు ప్రచారంలో కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేపట్టేందుకు కూటమి రూపొందించిన మేనిఫెస్టో ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామంలో పలు కూడలి ప్రాంతాల్లో మహిళలు కూటమి నాయకులకు గజమాలలు వేసి మంగళహారతులతో నీరాజనాలందించారు. ప్రచారంలో ముమ్మిడి సూరిబాబు, కామరాజు, ముమ్మిడి ప్రసాద్, మునిరెడ్డి శ్రీరాములు, మునిరెడ్డి రాంబాబు, నాగబాబు, బుచ్చిరాజు, వెన్నా దివాణం, సిద్దు నూకరాజు, కుర్రా నారాయణ స్వామి, అడ్డాల వెంకన్నబాబు, వింటి బాబ్జీ పాల్గొన్నారు.



సామర్లకోట మండలం గొంచాలలో కూటమి నాయకుల ప్రచారం

గెలిపించండి.. అండగా ఉంటాం : సత్యప్రభ




ప్రత్తిపాడులో మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న సత్యప్రభ, కొండపల్లిలో కరపత్రాలు అందజేస్తున్న సత్యప్రభ

ప్రత్తిపాడు, మే 1: నియోజకవర్గంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పోటీచేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, నియోజకవర్గీలయుందరికీ తోడుగా, అండగా ఉంటామని వరుపుల సత్యప్రభ రాజా కోరారు. మండలంలోని కిత్తమూరిపేట, ధారపల్లి, బురదకోట, కె.మిర్తివాడ, బాపన్నదొర, కొండపల్లి గిరిజన గ్రామాల్లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సత్యప్రభకు మహిళలు హారతులు ఇచ్చిపూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కూటమి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి సత్యప్రభ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నిమ్మల అప్పారావు, చీకట్ల నాని, రీసు సత్తిబాబు, గిరిజన మహిళలు పాలల్గొన్నారు.

ఇంద్రనీల్, సాయి తర్షిత్ ప్రచారం

ప్రముఖ టీవీ నటుడు ఇంద్రనీల్ వర్మ మండలంలోని చినశంకర్లపూడిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రత్తిపాడు కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజాకు సైకిల్ గుర్తుపైన, పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌కు గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి కోరారు. రాచపల్లిలో అన్నవరం దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యుడు బుద్ధరాజు గోపి రాజుతో కలిసి సత్యప్రభ తనయుడు సాయి తర్షిత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమిమేనిఫెస్టో కరపత్రాలను వారు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మిరియాల శ్రీను, దుర్గ, చక్రి, బత్తుల భాస్కర్, దంతులూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సత్యమాధూరి ప్రచారం

రౌతులపూడి: ఎన్నికల్లో ప్రత్తిపాడు కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభను నెగ్గించాలని సత్యప్రభ కూతూరు సత్యమాధూరి గిడజాం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో వివరించారు. కార్యక్రమంలో తంటపురెడ్డి వెంకటరమణ, పందుల తాతారావు పాల్గొన్నారు. జనసేన నేత కరణం సుబ్రహ్మణ్యం కూటమి ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సత్య ప్రభ రాజా విజయం కోరుతూ ఉప్పంపాలెం, మల్లంపేటలో టీడీపీ నేతలతో కలిసి ప్రచారం చేశారు. పక్కుర్తి సతీష్, నిర్దానాగు, పి.వినోద్, నాగం రాము, చిపురపల్లినానాజీ, బంగారు స్వామి నాయుడు, శీరంరెడ్డి శ్రీను, శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు: రాచపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న సాయి తర్షిత్

కూటమి విజయం సాధించాలి



ఇంటింటా ప్రచారం చేస్తున్న సుభాష్

కాజులూరు, మే 1: రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ఎన్డీయే కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని రామచంద్రపురం కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మండలంలోని తిప్పరాజుపాలెం, ఐతపూడి గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు ఇచ్చి పూలవర్షం కురిపించారు. తనకు, అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రచారంలో పేపకాయల బాబ్జి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కొల్లు వెంకటేశ్వరరావు, రెడ్డి శేషారావు, పి.జ్యోతికుమార్, పోతురాజు భీమవరం, సర్పంచ్‌లు పెదిరెడ్డి చంద్రరావు, యాళ్ల మాణిక్యాంబ, అంజిబాబు, గుబ్బల ఏసురాజు, డేగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'వైసీపీ గల్లంతు తథ్యం'

తొండంగి, మే 1: రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సృష్టించే విజయ సునామీలో వైసీపీ గల్లంతుకావడం తథ్యమని తుని కూటమి అభ్యర్థి యనమల దివ్య అన్నారు. బుధవారం జి ముసలయ్యపేట గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యనమల నాగేశ్వరావు, యనమల రాజేష్, కోడ వెంకటరమణ, చాక్కా అప్పారావు, మహంకాళి, తాటిపర్తి శ్రీను, చొక్కా కాశీ పాల్గొన్నారు.

తుని రూరల్: గాండ్ల తెనుకుల సామాజిక వర్గ ఆత్మీయ సమావేశానికి తుని కూటమి అభ్యర్థి యనమల దివ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ పెప్పలి రవికుమార్, యండపల్లి రాజు, పేరూరి బాబురావు, శ్రీనివాసరావు, చంటి, వెంకటరమణ, కుమార్, సుర్ల లోవరాజు, చింతమనీడి నాగ సోమరాజు, మోతుకూరి వెంకటేష్, శోభారాణి ఉన్నారు.

'అమెజాన్ ఫ్యూచర్'కు ఎంపిక

జేఎన్టీయూకే, మే 1: జేఎన్టీయూకేలోని యూసీఈకేలో సీఎస్ఈ మెదటి ఏడాది చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు అమెజాన్ వావ్‌లో భాగంగా అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎంహెచ్‌ఎం కృష్ణప్రసాద్ తెలిపారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

గండేపల్లి, మే 1: మండలంలో మల్లేపల్లి నీలికుండీలపేట కాలనీలో యువనాయకుడు పోతుల నాగసూర్య ఆధ్వర్యంలో బుధవారం సుమారు 35మందికిపైగా యువకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వారికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగేక్లస్టర్ పరిధిలో ఉన్న మల్లేపల్లి, ఉప్పలపాడు, బొర్రంపాలెం, తాళ్ళూరు, సుబ్బయమ్మపేట, జడ్.రాగంపేట తదితర గ్రామాల్లో నవీన్ పర్యటించి కార్యకర్తలతో సమావేశమయ్యారు. టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ్, వల్లభశెట్టి కోటేశ్వరరావు, కుప్పాల మణికంఠ, దోసపాటి వెంకటలచ్చయ్య, ఆళ్ల శివ, కుప్పాల శ్రీను, తెలగారెడ్డి హరీష్, కొండబాబు, ఇంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీఈఈసెట్‌కు దరఖాస్తు చేసుకోండి

కాకినాడ రూరల్, మే 1: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక విద్యా శిక్షణ సంస్థల్లో (డైట్) రెండేళ్ల డిప్లొమా కోర్సు డీఈఈసెట్-2024 ప్రవేశాలకు దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా ఈనెల 9లోపు సమర్పించాలని డీఈవో పి.రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. **https://cse.ap.gov.in** వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు తీవ్ర నష్టం

కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీ

సర్పవరం జంక్షన్, మే 1: వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు తీవ్ర నష్టం జరిగిందని, మే 13న జరిగే ఎన్నికల్లో జగన్‌ని ఇంటికి పంపించి టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిసత్యనారాయణమూర్తి దంపతులు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా బుధవారం తిమ్మాపురంలో ప్రచారం నిర్వహించి గాజు గ్లాసు గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యేగా నానాజీ, ఎంపీగా తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని, పూర్తిగా మొండి చేయి చూపించారని విమర్శించారు. వైసీపీ పాలనలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా, డ్రైనేజీ నిర్మాణం, శానిటేషన్ ప్రక్రియను మెరుగుపరచడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజల ఆర్థిక సుస్థిరతకు చంద్రబాబు, పవన్ పెద్దపెట వేశారన్నారు. ముందుగా జనసేన నాయకుడు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ), నులకుర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, సీతయ్యదొర, శిరంగు శ్రీనివాసరావు, బత్తుల దొరబాబు, కర్రి వెంకట్రాజు పాల్గొన్నారు.

కూటమితోనే మత్స్యకారుల సంక్షేమం

మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జనసేన కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. బుధవారం వాకలపూడిలో పిషర్‌మెన్ సొసైటీ మాజీ అధ్యక్షుడు, వైసీపీ నాయకుడు చింతకాయల శ్రీను ఆధ్వర్యంలో శీకోటి సింహాద్రి, సూరాడ రాజు, మేరుగు దానయ్యలతో పాటూ సుమారు 300 మంది జనసేన పార్టీలో చేరారు. వారికి పంతం నానాజీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అలాగే కరపకు చెందిన 15 మంది వైసీపీ కార్యకర్తలు, 48వ డివిజన్‌కు చెందిన కొల్లాబత్తుల రాజు ఆధ్వర్యంలో 60 మంది పార్టీలో చేరగా వారికి నానాజీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదారపు తాతాజీ, మాతా లక్ష్మణ్, చొక్కా జగన్ పాల్గొన్నారు.



చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి



తిమ్మాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నానాజీ

ఉమ్మడి మేనిఫెస్టోతో మేలు

ఉమ్మడి మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని టీడీపీ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి అన్నారు. మేనిఫెస్టోపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం తిమ్మాపురంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ కర్రి వెంకట్రాజు ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్‌ల చిత్రపటాలకు నిర్వహించిన క్షీరాభిషేకం కార్యక్రమంలో కూటమి అభ్యర్థి పంతం నానాజీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాబోయేది టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వమన్నారు.